# బీజేపీ పాల్వంచ మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలుగా వెంకటరమణ

కొత్తగూడెం, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో పాల్వంచ పట్టణ కమిటీ పూర్తి స్థాయిలో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమనికి పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ హాజరైనారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణం తెలంగాణ నగర్‌కు చెందిన నందిగం వెంకటరమణను పాల్వంచ





పట్టణ మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో నియామక పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నూతనంగా మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలుగా బాధ్యత స్వీకరించిన నందిగం వెంకరమణ మాట్లాడుతు తనపై ఎంతో నమ్మకం ఉంచి నాకు ఈ పదవీ బాధ్యత ఇచ్చిన పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్‌కి, జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్‌కి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి రావేందర్‌కి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లుకి, బీజేపీ జిల్లా కార్యదర్శి నిర్మలకి, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు శ్రీధర్‌కి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదారపు లక్ష్మణ్, బత్తుల వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, మంగ తదితరులు పాల్గొన్నారు.



## మహెూన్నత కీర్తి శిఖరం అంబేద్కర్

### మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)

భారతరత్న డాక్టర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా చైర్పర్సన్ మాట్లాడుతు అంబేద్కర్ ఒక మహెూన్నత శిఖరము అని భారతావని గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని బావితరాలకు ఆయన అందించిన రాజ్యాంగం ఒక బాట గా మరి పిడిత ప్రజలకు బానిస బ్రతుకులకు విముక్తి కల్పించిన కీర్తి కిరీటం అంబేద్కర్ అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమం లో టిబిజికెఎస్ నాయకులు కాపు కృష్ణ, పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ , మునిగడప వెంకన్న, తోగురు రాజశేఖర్, అశోక్, మేడి మురళీ కృష్ణ ,మెల్లం పురుషోత్తం, మూర్తి, రంగారావు, సురేష్, మురళీ,కనకయ్య, కనకరాజు, బరిగెళ్ళ బుపేశ్, జెట్టి మోహన్, షరీఫ్, గడ్డం రాజశేఖర్, వెంకట్, అబ్దుల్, కృష్ణ, రాజా, నగేష్, రామకృష్ణ, పర్మేశ్, రమణ, రాందాస్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ముఖ్య అతిథి డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే.శ్రీనివాస్, విశిష్ట అతిథి డైరక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తగూడెం, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ శ్రీ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే.శ్రీనివాస్, విశిష్ట అతిథిగా డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే.శ్రీనివాస్ మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేడ్కర్ అంబేద్కరిసంలో ముఖ్యంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షతకు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమసమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో



కష్టాలను, అవరోధాలను అధిగమించారని, వారు గతించి 70 సంవత్సరాలు గడుస్తున్నా వాడవాడలా, వీధి వీధి లా విగ్రహ రూపంగా సాక్షాత్కరిస్తున్నారని, వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపాలని, ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. అదే విధంగా మనసిఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మార్గనిర్దేశంలో మన సంస్థలో కూడా ఎస్సి, ఎస్టి, బిసి లను ప్రోత్సహించడంలో గాని ఎక్కడా కూడా వివక్ష లేకుండా రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటుందని, జిఓ నెం.34, జిఓ. నెం. 59, రిసర్వేషన్ మరియు ఆర్ఓఆర్ అమలు చేస్తున్నామని అన్నారు. అదే విధముగా సంస్థకి 2024-25 ఆర్థిక సంవత్సరం లో నిర్ధేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు.

విశిష్ట అతిథిగా డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని, అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు, దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ నిర్ధేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్‌కి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి, సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించిచడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె.బసవయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ పా) ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డితో పాటు జనరల్ మేనేజర్(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సేఫ్టీ) కే.గుర వయ్య, లైసన్ ఆఫీసర్లు వి.కృష్ణయ్య, జి.మాల కొండయ్య, కే.హాతిరామ్, పి.హరి శంకర్‌రావు, ఎస్సి / ఎస్టి సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు. బి.కర్ణ, ఎస్‌సి అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.ఓదెలు, ఎస్‌సి /ఎస్‌టి సంక్షేమ సంఘం నాయకులు బి.నాగేశ్వరరావు, గోద రమేష్, కోదండ రామ్, మ.కనకయ్య, గోనె శ్రీకాంత్, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ కోటేశ్వరరావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, డిజిఎం పర్సనల్ కె.శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓలు జికే.కిరణ్ కుమార్, టి.శ్రీనివాసరావు, సివిల్, పర్సనల్, ఈ అండ్ ఎం, ఇతర అధికారులు, ఎస్సి, ఎస్టి సంఘ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



